# హృదయ మిచ్చి తీసుకోవడం మాత్రం స్త్రీజాతి సహించదు




"ఇప్పుడు నన్ను చూసి పరిహసించేవాళ్లేగాని జాలిపడేవారు లే రన్న సంగతి నాకు తెలుసును. గట్టిగా పదిసంవత్సరాలయింది ప్రజ లో 'దయ' అనే పదార్థాన్ని చూసి. జాలి, దయ, సాను భూతిఅనేవి ఈయుగధర్మంలో ఉండవు కాబోలు!"

"ఒకరు నాయందు దయచూపలేదనీ, నన్ను గౌరవించలేదనీ నాకు విచారంలేదు. మొదటినుంచీ ఒకరిని లక్ష్యపెట్టని జీవనమే నాది. కాని మానవుల్లో సంఘజీవనపువాంఛ యుగయుగాలనించీ కల్యగతమైపోయి ఉండాలి.

"లేకపోతే ఈప్రపంచకంతో ఉండేసంబంధాలన్నీ తెగిపోయి నప్పుడు నేను ఏ అడివిలోకోపోయి ఎందుకు నివసించకూడదు? ఈ నిండుప్రాణాన్ని—ఇంకా జీవించి సౌఖ్యపడాలనే ఆశలచే ఉద్రిక్త మైన నవయౌవనపు రక్తంతో తొణికిసలాడుతూ ఉన్న ఈ నిండు ప్రాణాన్ని ఇల్లా ఆకస్మికంగా నశింపుచెయ్యాలనే తొందర నా కెందుకు?

ప్రపంచకంలో కష్టాలు భరించరానివైపోయినప్పుడూ, ఐహికం మీద విరక్తి జనించినప్పుడూ అరణ్యాల్లోకి పోయి తపశ్చర్య నవలం బించడమనేది పూర్వపుయుగాల కథలుగాని ఈనాటివాళ్ల కది సాధ్య మౌతుందని తోచదు. ఎక్కడికెళ్లినా ఈ విచారం నన్ను దహిం చేస్తుందిగాని నిలవనియ్యదు. దయారహితమైన సంఘంలో ఉండడం దుర్భరమైపోయినప్పుడు మరణమే సుఖంగాని ఎక్కడో దూరంగా ఒంటిజీవనం గడపడం నా తత్వానికి బొత్తిగా సరిపడదు,

నాకు బాగా జ్ఞానం వచ్చినతరవాత నా మనస్సంతా ఒక్క వ్యక్తికే సమర్పించేశాను. నా హృదయంలో పిసరేనా తావులేకుండా పరిపూర్ణమైన ప్రేమతో నింపేశా దతడుకూడా. ఆ ప్రేమకి నా హృదయ వైశాల్యం చాలకపోవడంచేత ఒక్కొక్కప్పుడు ఉక్కిరిబిక్కిరై పోయేదాన్ని.

ఇప్పుడు ఈ హృదయం హఠాత్తుగా శూన్యమైపోయింది. తుపానుచేత సముద్రము మహోత్సాహంతో పొంగి, అల్లకల్లోలంగా ఉన్నప్పుడు ఆకస్మికంగా వాతావరణం ఒక్క నిముషంలో ప్రశాంతమైపోయిం దనుకోండి. ఆ సముద్రం వెంటనే శాంతపడి మామూలు స్థితిలోకి వస్తుందా? దాని ఉరవడి అంతా ఒక్కవేపుకి తిరిగి ఏ దేశాన్నో తుడిచెయ్యకమానదు.

ఇంతవరకూ అన్ని దిక్కులనుంచీ నాలో ప్రవేశించే దివ్యజ్యోతి ప్రసారములు ఒక్కసారిగా నిలిచిపోయాయి. విద్యుద్దీపాలన్నీ టప్ మని ఆరిపోతే భయంకర గాఢాంధకారం ప్రవేశించి దృశ్యపదార్థాల నన్నిటినీ గభీమని మింగేసినట్లయింది నా హృదయస్థితికూడా.

అది విశ్వాసరాహిత్యమే కావచ్చును, ఆముష్మికచింతనమే కావచ్చును, మాతృభక్తియే కావచ్చును. ఏదైనా ఫలితంమాత్రం ఒక్కటే. ఎంత ప్రబలకారణమైనా హృదయమిచ్చి తీసుకోవడం మాత్రం స్త్రీజాతికి సహించరానిది. తన స్వేచ్ఛాసామ్రాజ్యంలో ఇంకొకర్తె అడుగుపెట్టడానికి ఒప్పుకోదు స్త్రీస్వభావం.

అతనికీ మాకూ ఏదో దూరపుబంధుత్వం కూడా ఉన్నాది మా నాన్నగారితరఫున. స్కూలు ఫైనలు ప్యాసైనతరవాత అతన్ని మా నాన్నగారికి అప్పజెప్పారు వాళ్ల తండ్రిగారు. మాకు విజయనగరంలో విశాలమైనయిల్లున్నాది. మా యింట్లో ఉండి కాలేజీలో చదువుకుంటూ ఉండేవాడు కృష్ణారావు. భోజనంమాత్రం హోటల్లోనే.

కృష్ణారావుమనస్సు బహుమెత్తనిది. మా యింట్లో ఉన్న నాలుగైదు సంవత్సరాల్లోనూ అందరికీ తలలో నాలుకవలె సంచరించాడు. మా తమ్ములు చిన్నవాళ్లవడంచేత మావాళ్లతన్ని పెద్దకుమారుడిలాగ చూసుకునేవారు.

అతను మా యింట్లో ప్రవేశించేసరికి నాకు పదిహేను సంవత్సరాలుంటాయి. ఆ సంవత్సరమే మూడవఫారం ప్యాసయాను. మా బడిలో అంతవరకే చదువు ఉండడంచేత నేనక్కడితో చదువు మానివేయవలసివచ్చింది.

మిగిలినవాట్లో ఎలాగున్నా మా తల్లిదండ్రులకి రెండువిషయాల్లో నేను కృతజ్ఞురాలనై ఉండాలి.

నాన్నగారు ఆంగ్లేయవిద్యాధికులై ప్లీడరుగా ఉన్నప్పటికీ మాది శుద్ధ చాదస్తం ఓడే వైదికులయిల్లు. ఆచారాలన్నీ తుప్పుపట్టిపోయిన పాతతుక్కులు. మా యింట్లో బోడివాళ్ల పటాలం లావు. ఏ కొత్తపద్ధతి ఇంట్లో ప్రవేశపెట్టబోయినా కచేరీసావిడి దాటి లోపలికి రానిచ్చేవారు కారు. ఇంటలోపలిభాగమంతా చాదస్తం నిర్మించుకున్న దుర్భేద్యమైన కోట.

ముసలాళ్ల పట్టుదల ఎక్కువగా ఉన్నా, నా తలవెంట్రుకలు తీయించడానికి నాన్నగారు ఒప్పుకోలేదు. 'ఒక్క బొట్టుతప్ప పుణ్యస్త్రీ పిల్లలకుండే సర్వస్వాతంత్ర్యాలు నేను అనుభవించాను. చీరలు, రైకలు, నగలు అన్నీ నా ఇష్టంవచ్చినవాటిని నాన్నగారు కొనేవారు, తొలికాపు ఆడబిడ్డను కదా అని ఆయనకి గారాబం లావు.

నాలుగోతరగతి పూర్తికాగానే చదువు మానిపించమని మా నాయనమ్మ పోరుపెట్టింది. "కాస్త జ్ఞానంవచ్చే అవకాశమేనా కలగ చెయ్యాలా వద్దా" అంటూ నాన్నగారు వాళ్లమాట వినక ఇంటి వరకూ నా చదువు సాగేటట్లు చేశారు. కన్నకుమార్తె[illegible]చేతనూ, భర్తకి వ్యతిరేకించలేకనూ మా అమ్మ ఈ రెండువిషయాల్లోనూ ఆయనకి అడ్డుతగలలేదు.

నాకు పదకొండోయేడు నడుస్తూంది నా భర్త పోయేసరికి. పెళ్లి అయినతరవాత రెండుమూడుసార్లు వారు పండుగలకనీ, పబ్బాలకనీ మా యింటికి రావడం ఎరుగుదును. నా చదువుగొడవ యేమిటో, ఆటలగొడవ యేమిటో అంతేగాని భర్తవచ్చినందుకు వేరేవిశేషభావాలేమీ నాలో అప్పుడు కలిగాయని చెప్పలేను.

కొన్నాళ్లకి వారు పోయారని వార్తరావడం, ఆచారం పేర తరవాతజరిగే ఘోరకృత్యాలు కొన్నీ ఇప్పటికీ నాకళ్లకి కట్టినట్లుగా నా మనసులో ఉండిపోయాయి. అవి తలుచుకున్నప్పుడల్లా నాశరీరం కంపించిపోయి, అసహ్యమూ, భయమూ తలమునకలై పోతాయి. లేనివిచారం ప్రదర్శించమని నిర్బంధించారుకూడాను నన్ను మావాళ్లప్పుడు. నాలుగైదునెలలదాకా ఇంట్లో ఖైదు.

ఆపైని నన్ను మావాళ్లు అంతగా బాధించలేదు. నేను వ్యక్తురాలనైనరోజున మా అమ్మావాళ్లూ కొంత దుఃఖించారు. అప్పటికి మాత్రం వాళ్లెందు కేడుస్తున్నారో కాస్త గ్రహించగలస్థితిలోకి వచ్చింది నా మనస్సు. అది నాకు పదమూడోయేడు దాటేసమయము. కాని భావిజీవితంలో ఉండే బ్రహ్మాండమైన శూన్యత్వము నాకు బోధపడలేదింకాను.

కృష్ణారావు మాయింటికివచ్చేసరికి నేను చదువురూ చేసి అప్పుడే మూడుమాసము లైపోయింది. బడి మానివతరువాత సాధారణంగా ఇంట్లో ఏమీతోచేదికాదు నాకు. తలచెడ్డ ఆడవాళ్లు చాలా ఉండడంచేత ఇంట్లో పనిపాటలతోలికి నేను పోనవసరం ఉండేదికాదు. భారతి మొదలైన పత్రికలతో కొంతకాలక్షేపం చేసేది.

నెలకొకసారి వచ్చే ఈ పత్రికలు నా కెక్కడిమూలకి? రోజుకి అయిదారుగంటలు విసుగులేకుండా చదవగల ఓపికఉంది నాకు. ఆకర్షణీయమైన కథావస్తువు ఉండాలిగాని భోజనం, నిద్రా లేకుండా చదవాలనిపిస్తుంది. పాత్రలతోపాటు సంతోషించి, దుఃఖించి, విశ్లేషిస్తూపోయి భావవిశ్వంలో విహరించడం నాకు చాలా యిష్టమైన పని.

చిన్నప్పటినుంచీ భావోద్రేకంగల స్వభావమే నాది. విచారం వచ్చినా పట్టలేదు. సంతోషంవచ్చినా పట్టలేదు. ఏదేనా విషాదాంతమైన కథ చదివానో ఆరాత్రి మరి నాకు నిద్రఉండదు. ఆయా సంఘటనలను తలపోసుకుంటూ విచారితహృదయంతో తెల్లారిపోతుంది.

ఊళ్లో 'సరస్వతీ గ్రంథాలయా'నికి నాన్నగారు మెంబరు. సంస్థాపకులు కోరినప్పుడు గౌరవార్థం మెంబరుగా చేరారేకాని అలైబ్రరీని ఉపయోగించుకోడానికి నాన్నకి తీరుబా టెక్కడిది? ఇప్పటికి వచ్చింది తగిన సమయం అనుకున్నాను. ఏవయినా పుస్తకాలు తెప్పించమని నాన్నగారితో చెప్పాను.

'చదువుకొందుకు కొన్ని పుస్తకాలు పంపించవలెను' అని ఒక చీటీమీద రాసి, సంతకంచేసి నాచేతికిచ్చి మా నాన్నగారు 'ఈచీటీ అప్పలస్వామి కిచ్చి లైబ్రరీకి వెళ్లమను. పుస్తకాలు తెస్తాడు' అన్నారు.

అప్పలస్వామి తెచ్చినపుస్తకా లివి: "సంగీత హరిశ్చంద్రనాటకము, సీతారామాంజనేయసంవాదము, హిందూదేశ ఆర్థికచరిత్ర, వ్యాసునిభారతరచనాసంవిధానము, హంసవింశతి పద్యకావ్యము"

ఇందులో నాకు నచ్చినపుస్తకం ఒకటీ లేకపోయింది. పద్యకావ్యాలన్నా, అందులో శ్లేషార్థాలతో నిండే ప్రబంధాలన్నా నాకు తలనొప్పి. ఈసంగతి నాన్నగారితో చెప్పి "లైబ్రరీలో ఉండే పుస్తకాలజాబితా తెప్పించండి" అన్నాను.

"పుస్తకాల జాబితా తెప్పించడం, మళ్లీ పంపుతూఉండడం ఈ గొడవెందుకు? నా మెంబరుషిప్పు (Membership) కృష్ణారావుపేర ట్రాన్స్ఫరు చేయిస్తాను. కాలేజీ కెళ్లేదారిలోనే లైబ్రరీ ఉండడంవల్ల అతనే మంచిపుస్తకాలను ఎంచి తేవచ్చును.'

అది మొదలు అతనే తెస్తూఉండేవాడు పుస్తకాలు. తెలుగులో మంచి అభిరుచి ఉంది అతనికి. అప్పుడప్పుడు పత్రికలకి కథలూ పద్యాలూకూడా రాసేవాడు. పాతపుస్తకాలు మానేసి, ఆధునికపద్ధతులమీద రాసిన పుస్తకాలను ఎంచి తెచ్చేవాడు. అందుచేత అవి నాకు నచ్చేవి.

ఒక్కొక్క పుస్తకం ఎంతో జ్ఞానదాయకంగా ఉండేది. రాజకీయాలు, సాంఘిక దురాచారాలు, పుణ్యము పేరిట చేసే పాపాలు కొన్ని పుస్తకాల్లో హృదయంలో శాశ్వతముద్రితము లైపోయేటట్లు వర్ణింపబడేవి. అవి చదవడంవల్లనే ప్రపంచకంలో మంచీ, చెడ్డా న్యాయాన్యాయము విచక్షణా, స్వతంత్రాలోచనాశక్తీ నాలో కలిగాయని నాదృఢనిశ్చయము. ముఖ్యంగా సాంఘికనవలలూ, కల్పనలే నన్ను ఎక్కువగా ఆకర్షించేవి.

అలాంటి పుస్తకాలను ఏర్చితీసుకొచ్చి, నాకు జ్ఞానప్రదానముచేసిన కృష్ణారావు యెడల కృతజ్ఞతాభావము నాలో కలగడంలో ఆశ్చర్యం ఏమున్నాది?

౨

ఏదేనా ఒక సాంఘికసమస్యను తీసుకొని దాన్ని పరిష్కరించడంవిషయములో ఒక్కొక్క గ్రంథకర్తకి నాకూ తగాయిదా వచ్చేది. రాత్రి భోజన మవనిచ్చి కథకులకీ, నాకూగల భేదాభిప్రాయాలను గురించి మానాన్నగారితో చర్చించేదాన్ని. సెలవురోజు లయితే కృష్ణారావుకూడా మా చర్చలలో పాల్గొనేవాడు.

ఏచర్చ వచ్చినా సరే నాన్నగారు లాయరుదృష్టితోనే వాదించేవారు.

ఒక స్త్రీ ఉందనుకొండి. ఆస్త్రీని ఒకజడపదార్థంగా చూసేవారు. ఇష్టం లేకపోయినాసరే, దుర్మార్గుడైనా సరే ఆమె వివాహమాడిన భర్తహక్కు అని ఆయన. ప్రేమా, మనస్సూ అనే వాటితో ఆయనవ్యాఖ్యానశాస్త్రానికి అవసరం లేదు.

ఈచర్చలలో నా అభిప్రాయాలూ, కృష్ణారావుఅభిప్రాయాలూ సాధారణంగా సరిపోతూఉండేవి. సమవయస్కులగు వారికి ఒండొరులయందు సహజంగా ఉండే ఒకవిధమైన సానుభూతియొక్క ఫలితమనుకుంటాను ఇది. నాన్నగారు 'మితాక్షర'లో ఇల్లాఉన్నాదనీ, 'మనుస్మృతి' అల్లాచెబుతుందనీ, 'పరాశరుడు' అంగీకరించడనీ, 'రెగా మెడ్రాసు' ఖండిస్తుందనీ లాయరుపని చేసేవారు. కాని మే మిద్దరమూ, ఆయన ఒక్కరు. చివరకి మా వాదనకే ఒప్పించేవాళ్లం ఆయన్నికూడా.

నేనెప్పుడు చదివినా తరువాత చాలారోజులవరకూ కృష్ణారావు నాతో మాట్లాడ్డానికి సందేహిస్తూ జంకుతూ ఉండేవాడు. ఏదేనా అవసరం

వచ్చినప్పుడేనా ముఖాముఖంగా అడగడంగాని, ఎవరిచేతనయినా అడి గించడంగాని చేసేవాడు.

మొదటినుంచీ ఖండితమైన జన్మ నాది. జంకూ, అధైర్యమూ, దాపరికమూ నాకు పనికిరావు. అందుచేత నేనుమాత్రం "ఈ వేళ పుస్తకాలు తెచ్చిపెట్టండి, బజారునుంచి ఈ వస్తువుకావాలి" అని స్పష్టంగా అతనితో చెప్పేదాన్ని. అతను తీసుకొచ్చిన వస్తువు నాకు నచ్చకపోతే నాలుగుసార్లేనా బజారుకి తిరిగేవాడుకాని నా కేలాటిది కావాలో అడిగి వివరాలు తెలుసుకోడానికేనా అతనికి నోరు పెగిలేది కాదు.

అతని సాధుస్వభావమూ, మెత్తదనమూ నాకు చికాకు కలి గించేవి ఒక్కొక్కప్పుడు. ఎందులోనూ కాఠిన్యం సహించని స్త్రీహృద యానికి పురుషుడిలో కాస్తంత కరుకుదనం ఉంటేనేగాని నచ్చదు కాబోలు!

క్రమేణా మాచర్చలవల్లనూ, అలవాటువల్లనూ కొంత భయం తగ్గి ఎదురుగా నిలబడి నేనడిగినదానికి కాస్త జవాబు చెప్పగల ధైర్యం నేర్చుకున్నాడు కృష్ణారావు. అతని మితభాషిత్వమూ, బిగుసుకుపోయే స్వభావమూ కొన్ని సందర్భాలలో చిరాకుకలిగించినా మొత్తంమీద నా కతనియెడల ఉండే గౌరవభావాన్ని వృద్ధిచేశాయనే చెప్పాలి.

ఏతత్ఫలితంగా అతనిగదినీ, పరుపునీ, లాంతర్లనీ శుభ్రపరిచిందో లేదో దాసీదాన్ని శ్రద్ధగా కనుక్కోవడం, ఇంట్లోచేసిన ఫలహారా లను అతనికి అందేటట్లు ఏర్పాటు చెయ్యడం, పండుగపర్వాలలో అతన్ని మాయింటికి భోజనానికి పిలిపించడం ఏమరకుండా చేసేదాన్ని నేను. ఇందులో కేవలం నావిధిని నిర్వహిస్తున్నాననే నానమ్మకం. ఏసహాయమూ మావల్ల లేనప్పుడు అతనికి మాయింట్లో ఉన్నందుకు సౌఖ్యమేమిటి?

*   *   *   *

రోజులు గడిచిపోతూ వచ్చాయి. కృష్ణారావు బి. ఏ. చదువుతు న్నాడు. అప్పటికి నాకు పదహారోయేడు దాటిపోయింది. దినములు సాధారణంగా సుకరంగానే జరిగిపోయేవి.

కాని ఒక్కొక్కప్పుడు రాత్రివేళ పక్కమీద పడుకున్న చాలాసేపటికిగాని నిద్రపట్టేదికాదు. నిద్రవచ్చేదాకా చదువుకుందా మంటే మనసు వెళ్లేదికాదు. పేజీలకి పేజీలు నూరుకు తాగేసేదానికి ఒక్కపంక్తికూడా అర్థమవందే! ఇంట్లో అంతా గాఢనిద్రలో ఉండే వారు.

మేడమీద ఉండేది నాగది. తలుపుతెరుచుకొని నాగదికి ఆను కొనిఉన్న డాబామీదికి వెళ్లేదాన్ని. వేడెక్కిపోయిన తలకి కొంచెం చల్లగాలి తగిలిద్దామని అలాంటిరోజుల్లో.

నేను నిలబడ్డ డాబాకిందనే ఉండేది కృష్ణారావుగది. "అ నిప్పుడేంచేస్తున్నాడో" అని నాతలపులు అప్రయత్నంగా అనుసరించేవి. దానితో అతనినమ్రమస్వభావమూ, వినుసుదలప్పట్టించినా గౌరవనీయమైన బిగుసుకుపోవటం, చెప్పినట్లు వినే మెత్తదనం, నాకోసమని అతడు పు కాలూ, బజారువస్తువులూ తేవడం, అన్నీ ఒక్కసారిగా నామనస్సులో పరుగెత్తి 'ఎంతమంచివాడు కృష్ణారావు! బంగారంలాంటి మనస్సు!' అనిపించేవి నాచేత. నిద్రపట్టకపోయిన చీదరచేతనూ, తో నిట్టూర్పులు అవిరళంగా వచ్చేవి.



"సంజ్ఞచేసి పిలుద్దామని గంటలకొద్దీ కనిపెట్టుకొనిచూసే దాన్ని."

ఒక్కొక్కనాడు అంతటా నిశ్శబ్దము - భరించరాని నిశ్శబ్దము. నిద్రరాక గదిలోకి పోడానికి మనస్సు ఒప్పేదికాదు. డాబా మీద నిల్చొని నిద్రాధీనమైనయావత్తుప్రకృతినీ చూసేదాన్ని. మాదొడ్డి విశాలమై అనేకఫలవృక్షాలతోనూ పూలజాతులతోనూ నిండిఉండేది.

ఆరోజులు నేటికీ నాస్మృతిపథాన్ని విడిపోవు. అవి తలుచుకున్నప్పుడు నాశరీరం రోమాంచితమైపోతూఉంటుంది. సంతోషమూ, విచారమూ ముప్పిరిగొంటూ ఉంటాయి నాహృదయంలో.

వెన్నెలరేయిలో మాదొడ్లో ఉన్న కొబ్బరిఆకులు మెరిసిపోయేవి. వెన్నెలకన్నెలు విలాసార్థం వచ్చి ఆకొబ్బరిచెట్లపైన నృత్యంచేస్తున్నట్లు ప్రశాంత మనోహరములై ఉండేవి ఆనిగనిగలు. మిగిలిన చెట్లన్నీ నిశ్చలంగా ఉన్న నిశ్శబ్దంలో పిల్లగాలులకి కొబ్బరి ఆకులు ఒకవిధమైనగానం చేస్తుకుంటూ ఉంటాయి. అవ్యక్తమధురమైన ఆదివ్యగానము వినేసరికి నాహృదయం ఒక్కసారిగా వికసించినట్లయిపోయేది. అల్లాంటి సమయాల్లో నా ఆనందాన్ని వివరించడానికి తగిన పదజాలము లేదు నాకు.

'ఈ ప్రకృతిసౌందర్యము నాకు సమకూర్చే సంతోషాన్ని చెప్పుకొని ఆనందించడానికి ఎవరైనాఉంటే ఎంతబాగుండును!' అని కోరేది నామనసు.

మాఅమ్మతో చెబితే నన్ను పిచ్చిదానికింద భావించి పను కొంటుందని నాకు తెలుసు. నాన్నగారైతే 'లా'లో ఇలాంటివి లేవంటారు. అదిగాక వయస్సులో ఉండే తారతమ్యాన్నిబట్టికూడా నాన్నగారికీ నాకూ ఒకేవస్తువుయందు సమానమైన సానుభూతి ఉండదు.

పాపం! కృష్ణారావొక్కసారి ఇక్కడికి రావడానికి వీలుంటే ఎంతహాయిగా ఉండును! అతడైతే నామాటకి ఎప్పుడూ ఒప్పుకుంటాడు, దేన్ని చూడమంటే దాన్ని చూసి ఆనందిస్తాడు. రసాస్వాదనశక్తి అతనిహృదయంలో ఘనీభవించిఉంది. ఒకసారి అతన్ని 'పైకివచ్చి ఈ ప్రకృతివైభవాన్ని చూసిపొమ్మంటాను' అనుకునేదాన్ని. కాని పిలుపు నాలుకచివరకు వచ్చి ఆగిపోయేది.

నిద్రలేచి ఏకారణంచేతనైనా అతను దొడ్లోకి వస్తాడేమో పోనీ చేతితో సంజ్ఞచేసి పిలుద్దామని గంటలకొద్దీ కనిపెట్టుకునిచూసే దాన్ని. కాని అతడెన్నడూ అల్లారాలేదు. వస్తే చెయ్యికూడా పిలవడానికి నిరాకరించేదేమో తెలియదు. అప్పట్లో అంతకంటె ముందుకి అడుగు పెట్టలేకపోయాను సహజమైన సిగ్గుచేత.

అదిమొదలు నాజీవితంలో ఒక బ్రహ్మాండమైన శూన్యభావం ప్రవేశించింది. ఏవైపు చూసినా ఆశూన్యత్వమే ప్రత్యక్షమయేది. పగటి వేళ పనిపాటల్లోనూ, చదువులోనూ కాలం ఓమోస్తరుగా గడిచేది కాని, రాత్రి పడడంతోటే భరించరాని ఒంటరితనం నన్ను ఆవహించేది.

ఉత్తరాలియ్యడానికైనా ఎందుకైనా కృష్ణారావు ఇప్పుడిప్పుడు కాస్తమేన యొక్క నాగదిలోకి వచ్చి పోతూ ఉండేవాడు. రాత్రి అవడంతోటే అతనుకూడా నన్నుశూన్యత్వానికి అప్పజెప్పేవాడు దయలేకుండాను! 'పగలు చూపించే స్నేహభావమూ, మెత్తదనమూ అంతా దొంగవేషాలు. నే నేమైపోయినా సరే తొంగిచూడడు రాత్రివేళ అతను' అని కొంచెం ఉడుకుమోతుతనంతో బాధపడేదాన్ని.

ఒకమారూ అతనితో చెప్పనిదే ఎల్లా రాగలడతడన్న జ్ఞానం లేదు అప్పుడు నాకు. 'నామనసులోని సంక్షోభం తెలుసుకొని ఎందుకు ప్రవర్తించకూడదూ అతను? నేనేం తప్పుపనిచెయ్యమనలేదు కదా! కాస్త నిద్రపట్టేదాకా కాలక్షేపార్థం ఉండి తరువాత వెళ్లిపోకూడదేమి?' అని నా వాదన.

ఇలాగ కొన్నాళ్లు బాధపడ్డతరువాత నాకు జ్వరంవచ్చింది. రెండురోజులకే నేను ఎంతో నీరసపడిపోయాను. ఎప్పుడూ ఎవరో ఒకరు దగ్గర కూచోవాలని ఉండేది. ఇంట్లో ఆడవాళ్లు కూర్చుంటే నాకు హితవుగా ఉండేది గాదు. వాళ్ళకీ నాకూ ఎప్పుడూ మనసులు కలియలేదు. పక్కపాపిడి తీసుకుంటున్నాననీ, పొట్టిచేతుల రైకలు తొడుక్కుంటున్నాననీ, ఎప్పుడూ పత్రికలూ నవలలతోటే కూచుంటాననీ, పురాణాలు ముట్టుకోననీ, నే నేపనిచేసినా మాయింట్లో తలపండినవాళ్లంతా విమర్శించేవారు. తాను స్వయంగా పూనుకుని రాకపోయినా వాళ్ళందరిచేతా కంటగింపు పడుతున్నానని మాత్రం మాఅమ్మ నన్ను కోపపడేది.

వయసు చెల్లిన ముసలాళ్లు అల్లా అన్నారంటే అర్థం ఉంది. నాకంటె విశేషం పెద్దవాళ్లుకారు మాపినత్తలిద్దరూను. భర్తలు పోయినక్షణం మానాయనమ్మ పట్టుబట్టి వాళ్ల జుట్టు తీయించేసి, వంటయింట్లో ప్రవేశపెట్టేసింది. వాళ్లుకూడా క్రమంగా ఆపాడు జీవితానికి అలవాటైపోయారు.

నేను కాస్త శృంగారంగా తిరిగానంటే చాలు మానాయనమ్మతోపాటు పినత్తలుకూడా నామీదికి దండెత్తుకొచ్చేవారు. హీనస్థితిలో ఉండేవాళ్లకి ప్రపంచకంలో అందరూ తమతోపాటు అథోగతిలోనే వుండాలనివుంటుంది కాబోలు! సౌఖ్యజీవనులను చూసి వారు సహించలేరు.

పైకారణాలచేత వాళ్లెవరు దగ్గరకొచ్చినా జ్వరంలో నాకిష్టం వుండేదికాదు. నాన్నగారు కూచుంటేమాత్రం సౌఖ్యం పొందేదాన్ని. కాని తరుచు కూచోడానికాయనకి టైమెక్కడిది?

ఆరోజుల్లో కృష్ణారావు నాయెడల జూపిన స్నేహభావము నిరుపమానము. నేను తలనొప్పితో బాధపడుతూ వుంటే నామంచం దగ్గిరకివచ్చి నావేపు జాలిగా చూసేవాడు. ఆహృదయంలో ఎంత విచారించేవాడో ఆకరుణచూపులే తెల్లియచేసేవి. లైబ్రరీకి వెళ్ల నక్కరలేకపోవడంచేతా, కథలమీద చర్చలు తగ్గిపోవడంచేతా తన దినచర్యలో పూర్తిచేయరాని లోటేకో ఏర్పడిపోయినట్లుండే దని తరువాత ఎన్నోసార్లు అతడు నాతో చెప్పేవాడు. మా రెండుజీవితాలనూ ఐక్యం చెయ్యడానికి విధిచే నిర్మింపబడిన పవిత్రవేదికలాగు కనుపిస్తుం దా జ్వరం నామట్టుకి. జ్వరం రోజుల్లో (నాన్నగారు కూచోమన్నారుకాబోలు. లేకపోతే అంతధైర్యమెక్కడిదా సాధువుకి) నామంచంప్రక్కనే కుర్చీలో కూచుని పత్రికలూ, కథలూ చదివేవాడు కృష్ణారావు. డాక్టరుచెప్పినట్లు ఔన్సు లెక్కచూసి టైము ప్రకారం మందుఇచ్చేవాడు.

ఆరోజులు తలచుకున్నప్పుడల్లా నాకళ్లు అశ్రుసిక్తములు కాకమానవు. ఒక సుఖస్వప్నం లాగు ఆస్వల్పకాలమూ నామనోవీథిని పొడకడుతూ ఉంటుంది. మాకు తెలియకుండానే మాయిద్దరిలోనూ అనురాగలతలు ఏర్పడి వృద్ధిపొందుతూ ఉన్న దినా లవి.

చదివినదే మళ్లీ చదవమనీ, మెల్లిగా చదివితే బిగ్గరగా చదవమనీ, బిగ్గరగా చదివితే తలనొప్పివస్తుందనీ, మందు పుచ్చుకోమనీ ఎన్నో విధాల చంటిపిల్లలాగు మారాము పెట్టేదాన్ని. ఆహృదయం ఎంత గంభీరమో ఆఓపికకి అంత మెక్కడిదో తెలుసుకోలేకపోయాను. నేనేం చేసినా సరే ఆముఖంమీద చిరునవ్వేగాని చికాకుల కనబడేదికాదు.

క్రమక్రమంగా జ్వరం తగ్గిపోయింది. ఔషధాలకంటె కట్టింపుగా కృష్ణారావు మంచిమనస్సే పనిచేసిందనే నానమ్మకం



“నా మంచంప్రక్కనే కుర్చీలో కూచుని పత్రికలూ, కథలూ, చదివేవాడు కృష్ణారావు”

...టికేని. ఆరోజుల్లోనే మాఇద్దరి హృదయాలూ మాప్రయత్నం లేకుండానే కలిసిపోయా యనుకుంటాను. అతను కాలేజీకి వెళ్లాడంటే వచ్చేదాకా తోచేదికాదు. కాలేజీ వదిలిపెట్టే వేళకి మేడమీద నిలబడి వీధివేపు చూస్తూ వుండేదాన్ని. వీధిమలుపులో ఒక్కసారిగా, హుందాగా చేతిలో పుస్తకాలతోటి అతనివిగ్రహం కనబడేసరికి నా హృదయంమీద ఏదో పెద్దబరువు తగ్గిపోయినట్లుగా ఉండేది.

లైబ్రరీపుస్తకం తెచ్చేరోజున మేడమీదకి పట్టుకొస్తాడో, లేదో చూడాలని నేను నాగదిలోనే కూచునేదాన్ని. అతను నాదగ్గిరకి రావాలనేకదూ నాకోరిక! గదిగుమ్మందాకావచ్చి లోపల అడుగుపెట్టడానికి ఇరవైసార్లు సంకోచించేవాడు.

ఒక్కొక్కసారి అతనిమనస్సు కనిపెడదామని నేను నాన్నగారి గదిలో ఉండి కనబడకుండా అతన్ని గమనిస్తూ ఉండేదాన్ని. నాగదిలో నేను లేకపోవడం చూసేవాడు. ఏమీ తోచనివాడులాగ పుస్తకం చేత్తో పట్టుకునే డాబామీద కెళ్లి కలయచూసేవాడు నాలుగువైపులానూ. కిందనుంచి పైకి వస్తున్నానేమో అని మెట్లవేపు నిముషనిముషానికి చూస్తూ ఉండేవాడు.

నేను లేనందుకు అతనికి కలిగిన ఆశాభంగమూ, విచారమూ ఆముఖంలో స్పష్టంగా కనబడేవి. వాటిని చూచినకొద్దీ నాకు చూడాలనే అనిపించేది. నేను కనబడాలని ఆహృదయంకూడా ఆతురత పొందుతూం దనడానికి అవి నిదర్శనములు కదా. అందుచేత అతని ఆవేదన నాకు తీపిగానే ఉండేది.

ఇలాగ అయిదారునిముషాలు చూసి పుస్తకాన్ని పట్టుకునే కిందకి దిగిపోయేవాడు. నాగదిలోకి వచ్చిన పెద్దమనిషి టేబిలుమీద పుస్తకాన్ని పడేసిపోకూడదూ? స్వయంగా తన చేతు లోటి నాచేతుల్లోకి ఇవ్వాలని లోపల ఉబలాటం!

ఈమోస్తరుగా రోజూ ఏదో ఒకమిష కల్పించుకునేవాడు నాతో మాట్లాడేటందుకు. లైబ్రరీపుస్తకాలు, కాలేజీనుంచి అందమైన బొమ్మల మాసపత్రికలు, ఊళ్లోనుంచి వింతసమాచారాలు ఇవన్నీ అతనికి ఉపయోగపడేవి నాతో మాట్లాడేటందుకు. అది ఒక నిముషమేనా సరే!

## 3

కాలం గడిచిపోయింది. కృష్ణారావు బి. ఏ. పరీక్ష పూర్తి అయిపోయింది. బి. ఏ. ప్యాసైతే ట్రైనింగుకూడా చదివి మేష్టరు పని చెయ్యడమే తన ఉద్దేశమని అతను చాలాసార్లు చెప్పాడుమాతో.

సెలవుల కింటికిపోయి మళ్లా అతను విజయనగరం వస్తాడన్న ఆశలేదు. రాజమండ్రి వెళ్లి ట్రైనింగు చదువుతాడు. ఎక్కడో ఉద్యోగం చూసి, పెళ్లిచేసుకొని పిల్లలను కనుక్కొని సుఖీభవం చేస్తాడు. మరి మా ఇంటికి రానేరాడు. వచ్చినా ఒకరోజు చుట్టపు చూపుమాత్రమే.

ఉద్యోగమైతేగాని వివాహమాడనని అతని ప్రతిజ్ఞ. కాని అది ఎంతసేపు? ఏడాదిలో ట్రైనింగు పూర్తిచేస్తాడు. ఉద్యోగమూ అవుతుంది. ఎవర్తెతో చక్కనిపిల్లనిచూసి పెళ్లిచేసుకుంటాడు.

ఆ స్నేహపాత్రత, శాంతస్వభావము, నిష్కల్మషప్రేమ అన్నీ ఎవర్తో అదృష్టవంతురాలు అనుభవిస్తుంది. చెప్పేట్లూ వినే ఆ సౌమ్య హృదయంమీద ఏదస్మృరాలో అధికారం చెలాయిస్తుంది. అతను రాసే పద్యాలనూ, కథలనూ తనభర్త రాసినవని అందరికీచూపించి ఏముద్దరాలో గర్విస్తుంది. ఇంత దేనికి? ఆ శాంత సౌందర్య మూర్తిని పూర్తిగా ఎవర్తో స్వాధీనపరిచేసుకుంటుంది.

"కాని నామాట దేమిటి? అతను వెళ్ళిపోయినతరవాత ఏకాకినిగా నేను బతకడమెలాగ? కాలేజీ సెలవు లిచ్చినపుడు వాళ్ళ ఊరు వెళితే చాలు తిరిగివచ్చేదాకా పిల్లలు వేసిపోయేది నామనస్సు. ఇప్పుడు శాశ్వతంగా నన్ను విడిచిపెట్టి పోతూ ఉంటే ఓర్చుకోగలనా? అతను కేవలం ఇంకొకరిసొమ్మే అయిపోతే నేను భరించగలనా?" ఈ ఆలోచనలు ఒక్కసారిగా నన్ను ముంచేశాయి.

కుమమనస్య ఆదివరలో నన్ను ఎదుర్కోలేదు. పై తలపులు వచ్చినప్పుడల్లా నాహృదయం బద్దలైపోతుందా అన్నట్లు కొట్టుకునేది. నానుట్టూ ఏదో మహాప్రళయం చెలరేగుతున్నట్టు గాభరాపుట్టేది. ఆబాధ అనుభవైకవేద్యంకాని చెప్పలేను.

ఆరోజుల్లో ఒక్క ఆలోచనమాత్రం నాకు కొంచెం ఉపశాంతినిచ్చేది. 'కేవలం నోటితో చెప్పకపోయినా చేతలవల్లనే అతనికి నామీదగల ప్రేమను ఎన్నోసార్లు స్పష్టపరిచేడు. పెళ్లాడించడానికి ధైర్యం చాలకగాని ఆహృదయం ప్రేమపూరితమై ఉందని అతని శరీరంలోని ప్రతి అవయవమూ చాటిచెబుతోంది. ఆభాష ప్రేమికులకేగాని ఇతరుల కర్థంకాదు. అంతప్రేమ ఉన్నప్పుడు నన్ను తను మరిచిపోగలడా? ఉద్యోగమైనతక్షణం నన్ను వివాహం చేసుకోవాలనే అతని ఊహ. అక్కడైతే పూర్వాచారులైన తల్లిదండ్రుల ప్రాపులేకుండా తను స్వతంత్రంగా జీవించవచ్చును. అందుచేతనే ఆత నల్లా పట్టుదల వహించాడు.'

ఇల్లా అనుకునేటప్పటికి కొంత మనస్సు కుదుటబడేది. కాని అది ఎంతసేపు నిలుస్తుంది? 'ఇక్కడనుంచి వెళ్ళగానే తల్లిదండ్రుల ఒత్తిడిచేతనో, సంఘం ఇలిభయంచేతనో అతను వేరువిధంగా నడవవచ్చును. ఎంత ప్రేమ ఉంటే ఏంలాభం?' అనే సందేహాలు బయలుదేరి నన్ను మళ్లీ దుఃఖంలో ముంచేసేవి.

"ఇంక కొందుకోజుల్లో వెళ్లిపోతాడు కృష్ణారావు. 'నన్ను విడిచిపెట్టడం అతనికీ కష్టంగానే ఉండవచ్చును. సహజంగా మొగ

పోటమిచేత మనసులోనిమాట చెప్పడానికి సిగ్గుపడతాడు. ఇప్పుడు నేను ఊరుకున్నట్లయితే బతికున్నంతకాలమూ విచారించవలసివస్తుంది. యావజ్జీవమూ సౌఖ్యమో, దుఃఖమో ఇప్పుడే తేలిపోవాలి. సమయం చూసి అతనితో ఈవిషయం తేల్చెయ్యాలి' అని నిశ్చయించుకున్నాను.

సాయంత్రందాకా ఆలోచించినా ఈవిషయాన్ని అతనితో స్వయంగా ఎల్లా ప్రస్తావించడమో తోచలేదు నాకు. చివరకొక ఉత్తరం రాశాను. జాబు అంతా ప్రస్తుతం అవసరంలేదు. కాని అందులో చివరవాక్యంమాత్రం—అది నాకు కంఠస్థమైపోయింది—ఇక్కడ రాస్తున్నాను: 'మనజీవితాలు రెండూ చాలాకాలంనుంచీ—మనకి తెలియకుండానే—పెనవేసుకుపోయి ఉండాలి. లేకపోతే ఇంత బాధ ఉండదు. ఇది మనకి పరీక్షాసమయం. ఈ జీవితాలు విడదీయడంతోటే వాడిపోయి చనిపోవడం నిశ్చయం.'

నా ఉత్తరం పుచ్చుకుని అత డొక్కడూ సాయంకాలం షికారు వెళ్లిపోయాడు. అతనిముఖం దీర్ఘాలోచనానిమగ్నమైఉంది. అదివరలోలాగు డ్రెస్‌నిగురించి విశేషశ్రద్ధ పుచ్చుకున్నట్టులేదు అతడాలోజున.

మర్నాడు సాయంకాలం ఆరుగంటలప్పుడు మేము కలుసుకోడానికి వీలు దొరికింది. డాబామీద నిలుచునే ఇద్దరమూ మాట్లాడుకున్నాం. కిందనించి వచ్చేవారిని మేము చూడవచ్చును అక్కడనుంచి. నాన్నగారు సినీమాకి వెళ్లిపోయారు. ఆడవాళ్లెవరూ భోజనాలయితేగాని మేడఎక్కరు. అందుచేత మేము సావధానంగానే మాట్లాడుకున్నాం.

ఆ సంభాషణలో ఒకరిహృదయాలు ఒకరికి దాపరికం లేకుండా విప్పి చెప్పేసుకున్నాం ఇద్దరమూను. చాలాకాలంనుంచీ తనలో వృద్ధిపొందుతూవచ్చిన ప్రేమభావాలను సహజకవితాధోరణిలో వర్ణించా డతను. అతని వాగ్ధోరణికి ముగ్ధురాలనైపోయాను నేను. ప్రేమ ప్రకటించే ఆ ఉపన్యాసాన్ని ఒక మనోహరవీణాగానములాగు తన్మయతతో విన్నాను. అంతసొగసుగా అతను మాట్లాడడం అదివరకెన్నడూ చూడలేదు నేను.

మీ కేంచేసినా సరేగాని నాభావిజీవితమంతా మీ అధీనం చేశాను' అన్నా డతడు నాకేసి నిదానంగా చూస్తూ.

'మనసు కలియకపోవాలికాని స్త్రీ తను ప్రేమించిన వాడికోసం ప్రాణం అర్పించడానికికూడా వెనకతియ్యదు. స్త్రీకి సహజగుణం అది'.

'అందుచేతనే యుగయుగాలనుంచీ స్త్రీని దేవతామూర్తిగా చేసి పూజిస్తున్నాడు పురుషుడు.'

'కవులతోటి మాట్లాడ్డం కష్టం.'

'ముమ్ముందు మనం ఎదురుకోవలసిన కష్టాలనుగురించి మీరు ఒక సారేనా ఆలోచించారా?' (ఎప్పుడూ నన్ను బహువచనంలో 'మీరు' అనే పిలవడం.)

'ఆహా! కొంత ఆలోచించాను. ప్రేమకోసం ఎటువంటి బాధలనేనా సహించగల ఓర్పు స్త్రీకి ఉందనే నా నమ్మకం. ఇంక మీ విషయం. అన్నివైపులనించీ మీకు ఒత్తిడి రావచ్చును. విరాళి, నిష్ఫలోద్యమత, నిర్బంధము పేదరికము అన్నీ ఒక్కుమ్మడిగా మిమ్ము లేని ముంచివేయవచ్చును. కాని మీకు నేను మనఃపూర్తిగా ఒక్కటి చెబుతాను వినండి. ఈ పైనిచెప్పిన బాధలకన్నిటికీ - ప్రేమపూరితమైన స్త్రీ హృదయం తగిన ప్రతిఫలం ఇయ్యగలదు అనే నమ్మకం మీకు ఉన్నట్టయితే, నేను మీకటువంటి ప్రతిఫలాన్ని సమర్పించగలనని ధైర్యంగా చెబుతున్నాను. ఇంతకంటె విశేషం నేను చెప్పవక్కరలేదు.'

'ఆమాత్రం నమ్మకం లేకుండానే నా జీవితాన్ని మీ చేతుల్లో పెట్టలేదు నేను' అని నన్ను దగ్గరగా చేరదీసుకున్నాడు కృష్ణారావు. అతనిమనస్సు ఇంకాకొంచెం తొందరపడిందికాని నేను సాగనివ్వలేదు. "ఇప్పుడు మనం కర్తవ్యం ఆలోచించాలి. ఈ తరుణంలో మనం పైకి పోయేట్లయితే చాలా ప్రమాదపరిస్థితులు వస్తాయి. నాకు! సెలవులకు నేను రాజమండ్రి వెళతానుకదా. అది ఏమైనాసరే. ఏదో ఉద్యోగంలో ప్రవేశించానంటే ఒకరిలక్ష్యంలేకుండా మనం జీవించవచ్చు. ఆ రాజమండ్రిలోనే వీరేశలింగం వివాహసహాయక మండలివారి యాజమాన్యంలో మనం పెళ్లి చేసుకోవచ్చుకూడాను.

'పెళ్లిమాట ఇప్పుడెందుకులెండి. ప్రస్తుతపద్ధతులప్రకారం పెళ్లి అంటేనే నాకు అసహ్యంగా ఉంది. చిన్నప్పుడు నన్ను కూడా పెళ్లి పెళ్లిఅంటూ ఏవో రెండుమంత్రాలు చదివేయబట్టేకదా మనమిద్దరం భయపడవలసివస్తోంది! ప్రేమకీ, మనసుకీ స్థానంలేని ఈ వివాహకర్మ అంతా ఉట్టిప్రహసనం మాత్రమే. అసలదానికేనా మొగాడికేనా నీతి ఉండాలికాని పెళ్లిచేసే ఉపకారం నాకేం కనపడ్డంలేదు. శాస్త్రప్రకారం చేసుకున్న భార్యలను ఎందరు నిర్దయులై వదిలిపెట్టేసి ఏడిపించడంలేదు! వివాహం, పీటలమీదకూచోడం, అరుంధతీ, ఈ ప్రకటన అంతా నాకిష్టంలేదు. మనలను శాశ్వతంగా బంధించడానికి ప్రధానమైనది మనవిశ్చలప్రేమా? ఆపెళ్లితంతా? ప్రేమలేనినాడు నా కీజీవితమే అక్కరలేనప్పుడు ఈపెళ్లి నాటకంతో నిమిత్తమేముంది? అది లేనిదే మనం సుఖజీవితం చెయ్యలేమా?'

'మరి మీ అభిప్రాయ మేమిటి?'

'మీ ఉద్యోగం అయేదాకా కనిపెట్టి ఉండమన్నారు గనక అలాగే ఉంటాను. అసలు మీప్రేమకోసం యుగయుగాలు కనిపెట్టుకుని ఉండగలను. కాని ఉద్యోగం అయినతర్వాత ?"

"తరువాత మీ నాన్నగారితో ప్రార్థించి చెబుతాను. మావాళ్లు ఇందుకు ఎలాగూ అంగీకరించరు. మీ నాన్నగారు కష్టపడితే సంతోషమే. లేకపోతే కష్టమైనా, సుఖమైనా భాగస్వాములమై అనుభవించాలి మనం. వేరేపోయి.'

'సరే.'

కృష్ణారావు నన్ను కౌగిలించుకున్నాడు. వాలుగుమూలలనించీ నీళ్లు కమ్ముకొచ్చి ఏకీభావమునందిన మమ్మలిని కప్పేశాయి.

* * * *

పెళ్లియినతరవాత కృష్ణారావుకి విజయనగరం హైస్కూలులోనే ఉద్యోగమయింది. అనుకున్నట్లుగా మేమిద్దరమూ వేరే ఇంటిలో ప్రవేశించాము. ఇందుకు మావాళ్లకీ కృష్ణారావుకి తల్లిదండ్రులకీకూడా సమ్మతిలేదు. నాన్నగారికిమాత్రం అర్థాంగీకారం. ఆయన మాకు అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయపడుతూ ఉండేవారు.

విజయనగరంలో మాది ఒక్కటే ఒక ప్రపంచకం. మిగిలినదంతా ఇంకొకటి. మన్యులో పొందాల భోగభాగ్యాలన్నీ మాకు ఉండేవి. బంధువులు, రాకపోకలు, సాంఘికంగా ఉండే పరువుపాటలు మాత్రం లేవు ఒకరియింటికి నే వెన్నడూ వెళ్లలేదు. వెళ్లవలసిన అవసరంకూడా లేకపోయింది. ఇంట్లో ఉన్నంతసేపూ కృష్ణారావుతోనూ, తరవాత పుస్తకాలతోనూ నాకు కాలక్షేపమైపోయేది.

౪

ఆరుసంవత్సరాలు జరిగిపోయాయి. ఈకాలంలో అంతా సంపూర్ణసంతృప్తితోనూ, నిర్మలానందంతోనూ మా గృహజీవితం నడిచింది. అతనికి నేనూ, నాకు అతనేగాని వేరే ప్రపంచకంలేదు మాకు ఆ రోజుల్లో. నాశరీరంలోని ప్రతిరక్తకణమూ కృష్ణారావుకి సౌఖ్యం సమకూర్చటంకొరకు తన యావచ్ఛక్తినీ వినియోగించిందని స్పష్టంగా చెప్పగలను.

ఈమధ్యకాలంలో కృష్ణారావుమనసు అనేకపరీక్షలకి ఆగి నిల్చింది. తల్లిదండ్రులు, ఆత్మబంధువులు, మిత్రులు అందరూ అతనికి బోధించేవాళ్లు. వాళ్లదృష్టిలో అతనొక మహాపాపంచేసినట్లుండేది కాబోలు! ఏదో సంబంధంచూసి అతనికి వివాహం చెయ్యాలని వాళ్ల పట్టుదల.

కానీ అతడు చలించలేదు. 'మీ స్నేహాలాలనలో తన్మయుడనై పోయిన నాకు ఇతరప్రపంచకమే కనబడదు.' అనేవాడు కృష్ణారావు నాముంగురులు సవరిస్తూ. 'నీతోకలిసి ఉంటే ఎంతబాగు! ఇంట్లో ఎంత శాంతి! ఎంత ఆనందం! ఇల్లు నాకు స్వర్గం. మీరొక దేవీస్వరూపమూను'

తల్లిహృదయముమీదని సర్వమూ మరిచి నిద్రించే చిన్నపిల్లలాగు అతని వక్షఃస్థలంమీద నాతలను ఆనుకుని నిద్రపోయేదాన్ని అపరిమితమైన నమ్మకంతో. మాగృహజీవితాన్ని వర్ణించడం ప్రారంభిస్తే భారతమంత గ్రంథమవుతుంది. అది ఒక సుఖమయసామ్రాజ్యం! ఒక మనోహరసుఖస్వప్నసీమ! ఒక పవిత్రతరవ్రతదీక్ష!

* * * *

ఆరుసంవత్సరాలూ ఆరునిముషాల్లాగ ఎగిరిపోయాయి. మేము అనుభవించే సౌఖ్యంచూసి మొదటినుంచీ లోకం సహించలేకపోయింది. ఏకారణమూ లేకపోయినా ఒకరి ఆనందాన్ని పాడుచెయ్యాలనే కాబోలు ప్రపంచకనైజం!

ఇప్పుడు నా ఆశలన్నీ అడుగంటిపోయాయి. మృత్యుదేవతాసన్నిధిని కల్పించుకుని బతికిఉన్న ఈ స్వల్పకాలంలోనూ నేననుభవించిన రకరకాల అనుభవాలను నలుగురికీ తెలియపరచాలనే అభిప్రాయంతో ఈవిషయాన్ని ఇలా రాస్తున్నాను. ఇప్పటికి ప్రజలందరి కడుపులూ నిండాయనుకుంటాను.

ఈ ఆఖరుదశలోకూడా ఈచరిత్ర రాసేటప్పుడు గతించిన సౌఖ్యప్రదినములను తలపునకు తెచ్చుకోవడంవల్ల నాహృదయం మళ్ళీ ఒక్క కొద్దికాలమే అయినా—పూర్వపు రోజుల్లోలాగే నిండుతనంతో కొట్టుకొంటూ ఉంటుంది.

మళ్ళీ మొదలుపెట్టి ఇంకొక్కసారి ఆ ఆరుసంవత్సరాలూ నేను తిరిగీ జీవించగల అవకాశం ఉన్నట్లయితే—శాశ్వతనరక కూపంలో పడిపోదానికైనా సంతోషంతో ఒప్పుకుంటాను. ఇంతకాలమైన తరువాత ఇప్పుడుకూడా గతించినరోజులు, నిర్మలానందదాయకములైన సంఘటనలతో—మనోహరమైన సినిమాఫిల్ములాగ—ఏకాకినై, మృత్యుముఖమున బడియున్న నామనోవీధిని తోచి నన్ను ఏకకాలమందే సంతోషదుఃఖ తరంగాలమధ్య కొట్లాడిస్తున్నాయి.

మేము ప్రపంచకాన్ని మరిచిపోయినా అది మమ్మల్ని మరిచి పోలేదు. వీధిలోకి వెళితే చాలు లోలా కృష్ణారావుకి నన్ను విడిచి పెట్టమని బోధించేవాళ్లే అందరూను. ఎప్పటికప్పుడు జరిగినసంగతంతా అతడు నాతో చెప్పేసేవాడు. ఈబోధించే వారందరిలోనూ ఒక్కరికైనా నేను అపకారంచేసి ఎరుగను. నామీద వీరందరికీ కోపమెందుకో?

మెత్తనిమనసు గల వాడవడంచేతగాని ఒక్కసారి తగిన సమాధానం ఘాటుగాచెబితే ఒక్కొండరూ దగ్గిరికి రాకుండాపోయేవారు. ఆ దర్పం లేదు కృష్ణారావుదగ్గిర. వాళ్లెన్ని చెప్పినా వినేవాడుగాని నన్నువదిలిపెట్టక మనేసరికిమాత్రం అతను గట్టిమని లేచి పోయేవాడట.

* * * * *

ఒకనాడు రాత్రి ఎనిమిదిగంటలవుతుంది. యథాప్రకారంగా కొంచెం ఆలోచనాధీనుడై ఉన్నాడు. కృష్ణారావు ఆరోజున.

పనులు ముగించుకుని నేను గదిలోకి వెళ్లాను. నేను వచ్చానంటే ఏపని ఉన్నా మానెయ్యవలసిందే. ఆనాడుమాత్రం నేను వచ్చిన తరవాత కూడా అతను ఏదో పుస్తకం చదువుతూ అలాగే కుర్చీలో కూచున్నాడు.

శేప్ర బడిలోకి కావలసిన విషయం కాబోలనుకుని నేను పక్కనే చేరో కుర్చీలో తమలపాకులకి సున్నం రాస్తూ, అతనిముఖంకేసి చూస్తూ కూరున్నాను. మంచో, చెడ్డో ఎంతసేపైనా తనివితీరేది కాదు నా కతనివేపు చూసేటప్పుడు. ఆరోగ్యసూచకమైన గులాబీ వర్ణంతో దీపప్రకాంతిలో నిగనిగలాడే విశాలఫాలమూ, ప్రకాశవంతములైన కళ్లూ రాత్రిపడుకునే టప్పుడైనా సరే చెదిరిపోకుండా, సముద్రపు కెరటాలవలె నొక్కులతో గంభీరంగా ఉండే క్రాపింగూ, తీరైన లక్షణాలూ కలిగి అముఖము సాదృశ్యాలను తీవ్రంగా ఆకర్షించి పైకిచెదరనిచ్చేది కాదు.

అల్లా చూస్తూ ఉండగానే అరగంట దాటిపోయింది. మరి పావుగంటకూడా నడిచిపోయింది. మొదట నేను ప్రవేశించినప్పు డేపేజీ చదువుతున్నాడో అదేకాని ఈ ముప్పావుగంటకాలంలోనూ అతను మరి పేజీ తిరగ వెయ్యలేదు. దానితో నాకు బోధపడింది అతనిమనసు చదువుమీద లేదని.

నేను లేచి అతనివక్కకి వెళ్ళి రెండుచేతులతో నూ చనువుగా అతని ముఖాన్ని నావేపుకి తిప్పి 'చదువు కుంటున్నట్టా ?' అని అడిగాను.

అప్పుడు నేను తాంబూలం నములుతున్నాను. తాంబూలసౌరభంతో గది నిండిపోతూంది. నాముఖానికి దగ్గరగా ఉంది అతని ముఖం. పుస్తకం మూసేశాడు. ఒక్క అరనిముషం చూశాడు నాకళ్లల్లోకి. 'ఈచురుకు చూపులముందు ఆగలేను' అంటూ కొంచెం పైకి లేచి నా పెదిమెలను అందుకుని గాఢంగా ముద్దుపెట్టుకుని కుర్చీలోనుండి లేచిపోయాడు.

*  *  *  *

అరమరలు లేని హృదయంతో, అంతరాయమెరగని ప్రేమతోనే వసుధవించిన ఆఖరుసౌఖ్య మదే.

*  *  *  *

అప్పటికి పదిగంటలు దాటిఉండవచ్చును. ఊహా ప్రపంచంలోనించి ప్రస్తుత ప్రపంచంలోకి దిగాం ఇద్దరమూను. 'ఏదో ఆలోచిస్తున్నట్లుంది సాయంత్రంనించీని' అన్నాను నేను.

ఒక్క నిముషంమాత్రం ఊరుకున్నాడతను. దీర్ఘ నిశ్వాస మొకటి వెలువడింది. అంతవరకూ ముఖంలో తాండవిస్తూఉన్న తేజస్సూ, ఉత్సాహమూ అనిముషంలోనే సీరియస్ నెస్ (Seriousness) కింద మారిపోయాయి. మళ్లీ అప్రస్తావన తెచ్చి అతనికి బాధ కలిగించినందుకు పశ్చాత్తాప పడ్డాను నేను.

'ఈ వేళ మావాళ్ళు వాళ్లూ వచ్చారు. ఇంటిదగ్గిరకుంది. వాళ్ళు చెప్పినసంగతులను గురించి ఆలోచిస్తున్నాను' అన్నాడు.

'అదేదో నేను వినవచ్చునా ?'

'విధిగాను. మీరలా అడగడం వల్ల అవమానించడమవు



"అంటూ పైకి లేచి నా పెదిమెలను అందుకొని గాఢంగా ముద్దు పెట్టుకొని"

మాట. విషయం కొంచెం సున్నితమైనది కనుక మీతో ఎలాగు చెప్ప దమా అని ఆలోచిస్తున్నాను. అంతే.'

'పరవాలేదు చెప్పండి.'

'అయితే వినండి. మా అమ్మకి రెండుమూడేళ్లనించీ క్షయవ్యాధి ప్రవేశించిన సంగతి మీ కెరుసునుకదా. ఆవిడనుకూడా ఇక్కడికి తీసుకొచ్చారివ్వాళ. పాపం! శల్యావశిష్టమై పోయింది. (కన్నీళ్లుకుడుచుకున్నాడు కృష్ణారావు) ఇంక శిలలమీద ఉంచట ఆమె ప్రాణం. మా మేనమామ కుమార్తెలలో ఒకర్తెని నేను పెళ్లిచేసుకోవాలని ఆవిడకి నా చిన్నప్పటినించీ కోరిక.

మనం ఇల్లావచ్చేయ్యాగానే కొంతకాలం చూసి మా మేనమామ పెద్దకూతురికి వివాహంచేసేశారు. ఇప్పుడు రెండో పిల్లకి పదహారేళ్లట. ఆ పిల్లనైనా నన్ను చేసుకోమని మాఅమ్మ ఎంతో దీనంగా చెప్పింది నాతో ఈ ఉదయం.

'దానికి మీరేం చెప్పారు జవాబు?'

తొందరపడకుండా వినండి. ఇదివరలో వాళ్లు నాదగ్గిరకివచ్చేటప్పుడు ముందు మిమ్మలిని విడిచిపెట్టమని బాధించేవారు. అమాటతో నాకూ వాళ్లకీ అక్కడే సంబంధం తెగిపోయింది. నా ప్రాణాలనైనా నా ముందు బలిచేస్తాను గాని మిమ్మలిని వదలను అని వాళ్లకి తెలిసిపోయింది. ఇప్పుడు మాఅమ్మ చనిపోడానికి సిద్ధంగా ఉందికదా. కడసారి కోర్కెగా ఆమె చెప్పినదేమంటే మిమ్మలిని విడిచిపెట్టక్కరలేదనీ, మా మేనమామ కుమార్తెను పెళ్లాడమనీ, మీరిద్దరూ కూడా ఉండవచ్చుననీ ఆమె అభిప్రాయం.'

'తనభర్తగారికి ఇంకొకర్తెని చూసి చెయ్యవలసింది మీ అమ్మగారు అంతవిశాలభావం ఉన్నప్పుడు' అప్పుడు తెలుసును దానిసంగతి'

నన్ను పూర్తిగా చెప్పనియ్యండి మరి. ఇల్లా నాతో చెబుతున్నప్పుడు ఆమెకన్నీళ్లు ఎడతెరిపిలేకుండా వచ్చేశాయి. కుష్కించిపోయిన చెయ్యిని నాభుజంమీదవేసి ఓ మురుదూ, మాతృవాత్సల్యం పొంగిపోతూఉండగా, ఎంతో ఆయాసంతో బాధపడుతూ చెప్పిందామె ఈమాటలని. అసలే వెధవజబ్బు ఆమెకి మొదటినించీ ఉందికాని నామొండకాటు ఆమెకు భరించరానిదెబ్బఅయిపోయి మరణావస్థను శీఘ్రపరిచేసింది.

'కనుచూపుమేరలో స్వర్గద్వారాన్ని చూస్తూ ఆఖరుఘడియకోసం నిరీక్షిస్తూఉన్న మాతృమూర్తిని ఆరుసంవత్సరాల తరవాత చూసేసరికి నావిచారం హద్దుమీరిపోయింది. ఆమెఋణం తీర్చకోలేదు సరికదా ఆమెశీఘ్రమరణానికి కూడా కారకుడనైన దుర్మార్గుడిలాగ ఎంతో వేదనను అనుభవించాను నేనప్పుడు.

'అసలుసంగతి చెలనియ్యండి!'

'ఆవిడచెప్పినదంతావిని' ఆలోచించి జవాబుచెబుతానన్నాను. అల్లాగకాకుండా తనకోర్కెప్రకారం చేస్తానని తక్షణం తనచేతులో చెయ్యివెయ్యాలని ఆవిడ ఎంతో బలవంత పెట్టింది.

'అయిదు నిముషాలు తలను చేతుల్లో పెట్టుకుని యోచించాను. ఆమెకోరికలో మీకు హానికలిగించేది ఏదీలేదుకదా. మిమ్మలిని విడిచిపెట్టనవసరంలేదని ఆవిడేచెప్పిందికూడాను. అందులోనూ మరణావస్థలోఉన్న తల్లికన్నీళ్ళతో అడిగిన ఆఖరుకోరిక. ఇవన్నీ ఆలోచించి చివరకి ఆమెచెప్పినట్లు చేస్తానని నేను వాగ్దానంచెయ్యక తప్పిందికాదు. మీతో ఆలోచించేదాకా వాళ్లునాకు వ్యవధి ఇయ్యలేదు, క్షమించాలి.'

దీర్ఘమై, బాధాసూచకమైన నిట్టూర్పు ఒకటి నాలోనుంచి వెడలింది.

మళ్లీ చెబుతున్నాడతడు.

'నాప్రవర్తన మీకు బాధకలిగిస్తుందని నాకు తెలుసును. కాని మంచంమీద పడియున్న ఆయెముకలపోగును చూసేటప్పటికి నాకు ధైర్యంచాలలేదు. భావోద్రేకంచేత వడవడ వణికిపోయాను నేనాసమయంలో. మనప్రేమను తెలుసుకుని మీరు నాకోసం ఈపాటి త్యాగబుద్ధి చూపింది నన్ను క్షమించకపోరనే నమ్మకంతో వాగ్దానం చేసేశాను.'

'ఒక్కటిమాత్రం స్పష్టంగా చెబతాను. ఏది ఎలాగైనా సరే కాని ఈ శరీరమూ, మనస్సూ, సర్వకాలమూ మీవే. వృద్ధురాలికోరిక తీర్చక వీలులేకపోబట్టి ఇల్లా చేశాను కాని అణుమాత్రమైనా మీయందు ప్రేమతగ్గిందని మీరు అనుకోకూడదని నా ప్రార్థన.'

ఇల్లాచెబుతూ కృష్ణారావు నారెండుచేతులూ పట్టుకున్నాడు.

ఈమాటలు నాలో కలిగించిన భావాలను నేను రాయలేను. హృదయంలో తుపానుచెలరేగి భావాలను అల్లకల్లోలంచేసేసింది. ఇది జరిగి ఇప్పుడు నేను ఇల్లారాసేటప్పటికి రెండేండ్లు అయిపోయినా ఆ రోజు జ్ఞాపకానికొచ్చినప్పుడల్లా నామట్టుకు జగత్తంతా చీకటై పోతుంది. ఆరోజు దాటి ఇంతవరకూ ఎల్లాగ జీవించగలిగానని నాకే ఆశ్చర్యంవేస్తుంది.

ఈసంభాషణ జరిగేటప్పుడు కృష్ణారావు మంచంమీద పడుకునే ఉన్నాడు. నేను అతనిపక్కనే కూచున్నాను. సంభాషణసగం దాటగానే అతడుకూడా కూచుని నాభుజంమీద చెయ్యివేసి ఎంతో ప్రేమ ప్రదర్శిస్తూ మాట్లాడాడు. ఎంతో జాలిగా చూసేవాడు నావేపు.

అప్పుడు నాహృదయంలో కలిగిన సంక్షోభమువల్ల అతని అనునయవాక్యాలూ, ప్రేమచేష్టలూ నాకు కనబడనేలేదు. కళ్లు తిరిగి

పోయినట్లయితే 'అబ్బా!' అని ఒక నిట్టూర్పు విడిచి అల్లాగే మంచం మీద వాలిపోయాను నేను.

ఆ రాత్రి అంతా మరి నాకు నిద్రలేదు. ఇలాంటిదని చెప్పడానికి వీల్లేని బాధలో పడి వేగిపోయాను. నా నోటివెంట రెండో మాట రానేలేదు. నాపక్కలో పడుకుని తెల్లవార్లూ ఏవేవో ఓదార్పు మాటలు చెబుతూనే ఉన్నాడు కృష్ణారావు. కాని ఏం లాభం?

*

లోకంలో జీవకోట్లకన్నిటిమీదా కంటే ప్రాణంమీద తీపి అధికం. ఎటువంటి కష్టపరిస్థితుల్లోనైనా జీవితం వదలడానికి ఇష్టం ఉండదు. నడుంవిరిగి ఇంక బతకడం దుర్లభమైనప్పటికీ ఎక్కడికో పారిపోయి జీవించాలని తలభాగాన్ని వంకరటింకరలు తిప్పుతూనే ఉంటుంది తాచుపాము. మొదలు నరికేసిన తరువాత రెండు నెల్లవరకూ చిగురు వేస్తూనే ఉంటుంది చింతచెట్టు.

మానవజాతికి ఈ జీవితవాంఛాదౌర్బల్యం ఇంతకీ వెయ్యిరెట్లు ఎక్కువ. చేతు లుండవు, కాళ్లుండవు బజారులో ఒక్కొక్కచోట మనకి కనబడే ముష్టివాళ్లకి. కుష్ఠువ్యాధి తినేస్తూ ఉంటుంది శరీరాల నిండి. ప్రజాసామాన్యానికి కంటికి ఆనేల? ధర్మబుద్ధిచేత ఒక పైసా ఇవ్వడానికి సమీపించే దయాపరుడు కూడా ఆ అసహ్యం చూడలేక మొహం ఇటు తిప్పి డబ్బు అటు గిరవాటేస్తాడు. 'వీళ్లెం పెట్టుకుని జీవిస్తున్నారువీళ్లు?' అని ఆశ్చర్యమేస్తుంది చూసే వాళ్ళందరికీని.

జీవితానికి 'ఆశ' (Hope) అనేది ముఖ్యావసరం. అది లేనిదే ప్రాణం నిలవదు. అయితే, ప్రాణంమీద తీపి ఎంత అధికమంటే, నిజమైన 'ఆశ' లేనప్పుడుకూడా మానవుడు ఏదో ఉన్నట్లుగానే భావించుకొని ఇంకా జీవించాలని చూస్తాడు. 'మాయ' (Illusion) అంటే ఇదే.

కృష్ణారావువివాహానికి ముహూర్తంకూడా పెట్టేశారు. పెళ్ళి ప్రయత్నాలు చురుగ్గానే జరుగుతున్నాయి. అయినా ఆఖరు నిముషంలో కూడా నా యందుండే ప్రేమను స్మరించుకుని పెళ్లిపీటల మీదనుంచి లేచివచ్చేస్తాడు కృష్ణారావని నా పిచ్చినమ్మకం. పెళ్లి అయిన తరవాత ఇప్పటివరకూ 'తల్లికోరిక ప్రకారం తప్పనిసరికింద వివాహం చేసుకున్నాడుగాని ఆవిడని తీసుకొస్తాడా, ఆవిడముఖం చూస్తాడా!' అనే మొండిధైర్యంతో ఇన్నాళ్లూ జీవాన్ని ఈడ్చుకొచ్చాను. నడియేట్లో సుడిగుండాల్లోబడి కొట్టుకుపోతూ ఒడ్డునవున్న గడ్డిపరకకోసం చెయ్యిచాపినట్లుంది నా ప్రయత్నం.

లేకపోతే నా నిరాఘాట ప్రేమసామ్రాజ్యంలో ఇంకొకర్తె అడుగుపెట్టినపుడు నా నిర్మలసౌభాగ్యానికి దారుణమైన విఘాతం కలిగినపుడు ఏమొహం పెట్టుకుని ఇన్నాళ్లు బతికాను. 'ఛీ'. ఎక్కడ స్వార్థపరత్వం!

కృష్ణారావుకి వివాహమై రెండేళ్ళయింది ఇప్పటికి. ఇంత వరకూ జీవించి ఉన్నానన్నమాటేగాని ఒక్కనాడైనా పూర్వపు ఆనందం తిరిగీ నేను అనుభవించలేదు. తనవివాహం మా సౌభాగ్యానికేవిధాన్నా అడ్డురాదని ఎన్నోసార్లు అతడు బోధపరచబోయేవాడు గాని ఆవిషయమే నాకు అసహ్యకరంగా ఉండడంచేత వేరేథోరణిలోకి మార్చేసేదాన్ని. ఇంకొకర్తెతో నా ప్రేమనిధానాన్ని పంచుకోడానికి తగినంత ఔదార్యం నాకు లేదు.

ఇప్పుడు ఈచరిత్రలోని ఆఖరుపేజీ రాసి ముగించేస్తున్న ఈసమయం. రమారమీ అర్ధరాత్రి దాటిపోయింది ఎక్కడా చీమ చిటుక్కుమనడంలేదు. ఒక్కనేనుతప్ప జీవకోట్లన్నీ సుఖనిద్రలో ఉన్నాయి. నాకు నిద్ర ఎలావస్తుందీ? ఈసమయంలో వారి మేడమీది గర్భాధానపుగదిలో, మంత్రపూతమైన భార్యతో ఎన్నెన్నో విలాసాలు పోతూఉంటారు కృష్ణారావుగారు. ఈ అపవిత్రురాలి ఊసు వారికెందుకు? దీనిమాట తలపెడితేనే పాపం.

ఓ! ఎన్నిఓదార్పుమాటలేనా చెప్పవచ్చు. కడుపులో చిచ్చు మండుతూపోతూఉంటే తనకేం తెలుస్తుంది అనుభవించేవాళ్ళకి గాని. తనుకదూ క్రొత్తభార్యతో మహానందం పొందడానికి ఉత్సాహంతో బయలుదేరుతున్నాడు! ఎన్నిచిలకపలుకులైనా వస్తాయి.

అయ్యో! ఎంత తెలివితక్కువ! ఎంతో బలీయమైన కారణం ఉండబట్టి అత డీపనికి తప్పుకున్నాడు. అతని కిష్టమైనపని నాకెందుకు కష్టంగా ఉండాలి? ఒకవేళ నాకు అంగీకారంలేకపోతే అడ్డురాకుండా తప్పుకోవాలిగాని అతన్ని శాసించడానికి నేనెవరు!

రేపు ఈవేళకి — ఈయింట్లో — ఈగదిలో — నేనూ తనూ ఆరు సంవత్సరాలు నిరంతరాయంగా గడిపిన ఈగదిలో నూతనంగావచ్చిన ప్రియురాలితో ఆనందాబ్ధిలో తేలిపోతూఉంటారు పంతులుగారు. నేను ఒక్కమారుమూలదానిలాగున ఒక్కర్తెనే ఏమూలనో పడి ఏడవాలి. అబ్బా! ఈ అవమానం నేను సహించలేను.

ఇంక నాలుగుగంటలలో తెల్లవారిపోతుంది. కాస్త ప్రొద్దెక్కంగా వచ్చిన పెండ్లికుమార్తెతో వారంతా పదుచేసి ప్రవేశిస్తారు ఈయింట్లో. నేను బతికిఉండగా ఈ యింట్లో ఇంకొకరు నా స్థానాన్ని భాగించుకోడానికి ఎంతమాత్రం అంగీకరించలేను. వీరంతా నాశవాన్ని తొక్కుకుంటూ ఇందులోకి రావాలి కాని ఇంకొకలాగు కుదరదు.

ఎదురుగా గడియారంలో ఒంటిగంట అవుతూంది. ఇక ఒక్క గంటమాత్రం ఉంది నే నీలోకంలో ఉండవలసిన గడువు. ఇంక జీవించి ఉండడానికి తగిన శక్తి నాకు లేదు. ఈ సీసాలోని ద్రావకం ఒక అమృతంలాగు కనిపిస్తూ ఉందినా దృష్టికి. నామనస్సు పొందుతూఉన్న నిరంతరవేదననుండి నాకు విముక్తి దయచేస్తుంది ఈఅమృతం.

మీ రందరూ నాశవాన్ని తొక్కుకుని రావాలి ఇంట్లోకి రేపు ఉదయం. నూతన దంపతుల భావిసౌభాగ్యానికి నా మరణ మొక ప్రోత్సా

హృదయమిచ్చి తను వడరహ్యాతంత్రి తి సహించదు

ఉండుగాక అని ప్రా ... ఫా ... చేసిన ... హాయవాలికి సిద్ధపడే

గోప్యరంలో ఉన్న ఈ ... చిరు ంటి. ... శాల్లంకే పంచకంలో ఒక్కొక్క

వ ఈ నాలుగు వివయాల ... చేయాలి నాక ... స్త్రీ హృద ... హృదయం రైనవారికి తెలి

'ఇంకొకపిల్ల ఇంటికి ... కిట్టక ఆత్మవాళ్ళ ... ఉండి ... యడం అవ ... ని. ఇందులో నాళ్ళ క్కొద్ది

ంలో ఒక్కడికి నలుగు ... పయత్ని

లోను ... పొగి కిమ్మ ... లు,

అని కొందరు

అ ను పేం లబ్ధ్య పట్టును ... ర ... ంత ... ఒప్పించక

స్త్రీ ఎంత అయినా క

మ పెట్టడానికి ఒప్పుకోము. కల

వదలంతుర ... యువతి ... తసోదరి.'

పాములాగ లేచి

లేచిస్తుంది. అపరై

ఇం ... ముగి చేయాలి ... ఉంది నాకు ... చేరిపది. ఆమె

... ప్రస్తుతం

... లో ... నకె ... గారాళ

... ! ... ని ... స్త్ర ... ఈ లో

తం నాకు ప ... యు ... తాం! ... అభిప్రా

వం కలదాన్ని ... గాదని

మీకు అంటే

